**మారిషస్‌లో అటల్ బిహారి వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్‌ను కలిసి ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు మారిషస్ ప్రధాన మంత్రి శ్రీ నవీన్‌చంద్ర రామ్‌గూలం (మార్చి 12, 2025)**

మార్చి 12, 2025

మారిషస్‌లోని రెడుయిట్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్‌ను మారిషస్ ప్రధాని శ్రీ నవీన్‌చంద్ర రాంగులామ్‌తో పాటు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు.  భారతదేశం-మారిషస్ అభివృద్ధి భాగస్వామ్యంలో ఓ భాగమైన ఈ ముఖ్య ప్రాజెక్టు మారిషస్‌లో సామర్థ్యాలను పెంచే కార్యక్రమాల పట్ల భారతదేశం ఎంత నిబద్ధతతో ఉందో చెప్పకనే చెబుతోంది.

2. 017 అవగాహన ఒప్పందం ప్రకారం 4.74 మిలియన్ అమెరికన్ డాలర్ల గ్రాంట్ ద్వారా నిధులు సమకూర్చబడిన ఈ అత్యాధునిక సంస్థ, మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ కార్యాలయాలు, పారాస్టేటల్ సంస్థలు మరియు ప్రభుత్వ సంస్థలలోని మారిషస్ పౌర సేవకుల శిక్షణ అవసరాలను తీరుస్తుంది. శిక్షణకు మించి, ఈ సంస్థ ప్రజా పరిపాలన, పరిశోధనను ప్రోత్సహించడం, పాలనా అధ్యయనాలు మరియు భారతదేశంతో సంస్థాగత సంబంధాలలో అత్యుత్తమ కేంద్రంగా పనిచేస్తుంది.

3. ఈ సందర్భంగా, భారతదేశంలో గతంలో శిక్షణ మరియు విద్యను పొందిన ITEC మరియు GoI స్కాలర్‌షిప్ పూర్వ విద్యార్థులతో కూడా ప్రధానమంత్రి సంభాషించారు.  సామర్థ్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమాలు రెండు దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలను విస్తరించడంతో పాటు ఆ సంబంధాలను బలోపేతం చేశాయి.

4. అభివృద్ధి చెందుతున్న దేశాల పట్ల భారతదేశం చాటుకుంటున్న నిబద్ధతకు అనుగుణంగా, ఈ ఇనిస్టిట్యూట్ హిందూమహాసముద్ర ప్రాంతంలో ఒక విశ్వసనీయ భాగస్వామ్య దేశంగా భారతదేశం పోషిస్తున్న పాత్రతో పాటు భారత్-మారిషస్ సమగ్ర భాగస్వామ్యాన్ని బలపరిచే విషయంలో దృఢమైన నిబద్ధతకు కూడా అద్దం పడుతోంది.

పోర్ట్ లూయిస్

మార్చి 12, 2025